


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 5 జూలై 2025 పేజీలు 12


# అభివృద్ధికి కృషి చేస్తా

**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మౌలాలిలో...అట్టహాసంగా.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వివిధ అభివృద్ధి పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. లక్ష్మీనగర్ కెనరా బ్యాంకు సమీపంలో రూ 28 లక్షలతో, మొగల్ కాలనీలో రూ 9 లక్షల తో సీసీ రోడ్డు పనులు, రావూస్ నగర్ లో రూ 5 లక్షల వ్యయంతో కన్స్ట్రక్షన్ ఆఫ్ క్రాస్ డ్రైనేజ్ విత్ గ్రేటింగ్ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి ఏఈ మధురిమ, కాలనీవాసులు కృష్ణయ్య, పవన్ కుమార్, ఆనంద్, లక్ష్మి, సయ్యద్ ఇస్మాయిల్, జోషి కుమార్, తెలంగాణ ఉద్యమకారులు, బీఆ ర్ఎస్ సీనియర్ నేత భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, తోట నాగేశ్వరరావు, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు రెడ్డి ఆది నారాయణ, జోగు శ్రీనివాస్, మౌలాలి డివిజ న్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, అమీను ద్దీన్, వంశీ, గౌలీకర్ శైలేందర్, దినేష్, బుద్ధి నర్సింగరావు, దుర్గేష్, నవాబ్, రాజశేఖర్, మారుతి ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో
# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**79వ వర్ధంతి సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి కమిషనర్ నివాళులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్థంతిని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తి కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాటం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ లు అనురాగ్ జయంతి, రఘు ప్రసాద్, గీతా రాధిక, వేణుగోపాల్, సి.ఈ రత్నాకర్, చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీబీకా ఆలంను సందర్శించి దట్టీని సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మొహార్రం పండుగ సంతాప దినాలను పురస్కరించుకుని శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పోలీసు బందోబస్తుమధ్య పాత నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా దారుషిఫా,డబీర్పురాలోని బీబీకా ఆలంను సందర్శించి, అక్కడ ప్రత్యేకంగా పీర్లకు పుష్పగుచ్చాలు,దట్టీలు సమర్పించి మ్రొక్కారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు,భద్రత ఏర్పాట్లను స్వయంగా పరీశిలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొహ్రారం సంతాప దినాలు నేటికి 8వ రోజుకు చేరుకున్నాయని,మొహ్రారం పండుగ ప్రారంభానికి ముందే ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రులు, షియా మత పెద్దలు,,పోలీసు, ఇతర శాఖల అధికారులతో పలుమార్లు సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సమావేశాల్లో వచ్చిన సూచనల మేరకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింనన్నారు. గత 8 రోజులుగా రోజువారిగా

మిగతా 2లో




# రోశయ్యను యువ రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి

## రోశయ్య జయంతి వేడుకలలో గడ్డం ప్రసాద్ రావు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నేటి యువ రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కొణిజేటి రోశయ్య 92వ జయంతి సభ తెలంగాణ భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని తెలంగాణ శాసన మండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ జీవితంలో రోశయ్య తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి తరానికి రోశయ్య స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్రాలు వేరైనా వ్యక్తులను గౌరవించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. రోశయ్య ప్రసంగాలు సూచనలు ప్రభుత్వాలకు మార్గదర్శకంగా ఉండేవని పేర్కొన్నారు. దేశంలో ని వివిధ రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అవే పథకాలు ప్రభుత్వాలు మోయలేనటువంటి ఆర్థిక భారంగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నప్పుడే ప్రభుత్వం సజావుగా నడిపే అవకాశాలు ఉంటాయన్నారు. మాజీ మంత్రి కేవిపి రామచంద్రరావు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సలహాలు, సూచనలు ఇచ్చేవారని తెలిపారు. రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తి రోశయ్య అని కొనియాడారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకురాలికి ఎన్ఐటీ వరంగల్ నుంచి పీహెచ్‌డి

## స్ప్రింగర్ క్యూ1, క్యూ2 జర్నల్స్ లో పరిశోధనా పత్రాల ప్రచురణ బెస్ట్ రీసెర్చ్ జర్నల్ అవార్డు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లేశ్వరి కరణం ప్రతిష్ఠాత్మక నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ) పట్టాను పొందినట్టు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఐటీ ఆచార్యుడు ప్రొఫెసర్ లంక కృష్ణానంద్ మార్గదర్శనంలో, 'అంతరాయాలు లేకుండా సురక్షితమైన త్వరగా పాడయ్యే ఆహార సరఫరా గొలుసును అభివృద్ధి చేయడంలో సమస్యలు' అనే శీర్షికతో ఆమె పరిశోధించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం, పరిశోధన, భద్రత, తాజాదనం,కార్యాచరణ స్థితిస్థాపకతపై దృష్టి సారించి, ప్రపంచ ఆహార పంపిణీ యొక్క పెరుగుతున్న సంక్లిష్టతలను పరిష్కరిస్తుంద న్నారు. టిఐఎస్ఎం, ఎంఐసిఎం ఎసి, వోసివైర్, డిమటల్, ప్రొమిథీ – %××% వంటి అధునాతన మోడలింగ్ సాధనాలను ఉపయోగించి పెరిషబుల్ ఫుడ్ సప్లై చైన్లో కీలకమైన అంశాలను డాక్టర్ మల్లేశ్వరి విశ్లేషించినట్టు తెలిపారు.సామర్థ్యం, పారదర్శకత ను పెంచడానికి ఆమె మిల్ప్ ఆప్టిమైజేషన్ మోడల్,బ్లాక్ చెయిన్ ఆధారిత స్మార్ట్ కాంట్రాక్టును కూడా అభివృద్ధి చేసిందన్నారు.కంప్యూటర్స్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్ అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బెంచ్ మార్కింగ్, అప్లైడ్ సైన్సెస్ వంటి ప్రముఖ క్యూ1, క్యూ2 జర్నళ్లలో డాక్టర్ మల్లేశ్వరి పరిశోధనా పత్రాలు ప్రచురితమైనట్టు తెలిపారు. ఒక పుస్తక అధ్యాయాన్ని స్ప్రింగర్ ప్రచురించిందన్నారు. 2024–25లో బెస్ట్ రీసెర్చ్ జర్నల్ అవార్డుతో పాటు 2024లో రీసెర్చ్ స్కాలర్స్ కాన్ ఫ్లూయెన్స్ లో పోస్టర్ ప్రెజెంటేషన్ లో రెండవ బహుమతిని ఆమె గెలుచుకున్నట్టు తెలిపారు.ప్రతిష్ఠాత్మక ఎన్ఐటి నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్న మల్లేశ్వరిని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా నూతనంగా పైపులైన్ల నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.శుక్రవర్మ జలమండలి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతున్నారు. దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమ స్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్ లను గుర్తించి యుద్ధ ప్రాతిప దికన కొత్త పైపులైన్ల ఏర్పాటు కు చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బిద్దం కొండల్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, సంధయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొండంద రామ్, కుమార్, కొండల్ రెడ్డి, నయీమ్, అష్రఫ్, నరసింహ, కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బీబీకా ఆలంను సందర్శించి దట్టీని సమర్పించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

**మొదటి పేజీ తరువాయి :** జరుగుతున్న చిన్న,చిన్న ఊరేగింపులకు పూర్తి స్థాయిలో బందోబస్తును నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్ బందోబస్తు విషయంపై మాట్లాడుతూ బయటినుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించి, ట్రాఫిక్ డి.సి.పి.ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఊరేగింపు సమయంలో స్నాచింగ్,జేబు దొంగతనాలు,ఈవ్ టీజింగ్‌లు జరిగే అవకాశం ఉన్నందు, సిటీ క్రైమ్ పోలీసులు, షీ టీమ్స్ పోలీసులు అప్రమత్తంగా ఉండి, కొందరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. శనివారం 9వ రోజు,10వ రోజు ఆదివారం మొహర్రం పండుగ రోజున భారీ సంఖ్యలో ప్రజలు సందర్శించే అవకాశం ఉన్నందున, మందస్తు చర్యలో భాగంగా 3వేల మంది పోలీసులతో మొహర్రం ఊరేగింపును శాంతియుత వాతావరణంలో జరిగేవిధంగా బందోబస్తును నిర్వహిస్తున్నామన్నారు. 10వ రోజు ఆదివారం రోజున మొహర్రం ఊరేగింపు మార్గాలను సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ట్రాఫిక్ డి.సి.పి. వేంకటేశ్వర్లు, ఇతర అధికారులతో కల్సి పరిశీలించి, ప్రశాంత వాతావరణంలో ఊరేగింపు జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### తాజ్ కృష్ణలో కాంగ్రెస్ అధినాయకులను కలిసిన సర్వరాజ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్వరాజ్ తాజ్ కృష్ణాలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మాతృత్వాన్ని నిలిపిన మెడికవర్ ఉమెన్ చైల్డ్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అత్యున్నత వైద్య నైపుణ్యం అంకితభావంతో కూడిన సంరక్షణతో, మెడికవర్ ఉమెన్ %ం% చైల్డ్ హాస్పిటల్స్ మరోసారి తన వైద్య శ్రేష్ఠతను నిరూపించుకుంది. 35 ఏళ్ల నందిత అనే యువతి, తీవ్రమైన యోని రక్తస్రావంతో, హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 3.7 గ్రామ్, గా ఉండగా అత్యవసర విభాగానికి చేరారు. పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ కారణంగా, పలు ప్రముఖ ఆసుపత్రులు ఆమెకు గర్భాశయం తొలగించమని సూచించాయి. కానీ మెడికవర్ వైద్య బృందం, మాతృత్వ అవకాశాన్ని కాపాడే మార్గాన్ని ఎంచుకుంది. మెడికవర్ కు రాకముందు, నందిత పాల్ పరిస్థితి వేగంగా క్షీణించడంతో ఆమెకు ఇప్పటికే 16 యూనిట్ల రక్తం ఎక్కించారు. గర్భాశయ ఫైబ్రాయిడ్ పరిమాణం 10 సె.మీ స్థానం కారణంగా, ప్రాణాంతక రక్త నష్టాన్ని నివారించడానికి హిస్టెరెక్టమీని సాధారణ చికిత్సగా భావిస్తారు. అయినప్పటికీ, మెడికవర్ శస్త్రచికిత్సా బృందం, డాక్టర్ పృథ్వీ పెరుమ్ (కన్సల్టెంట్ రోబోటిక్,లాపరోస్కోపిక్ సర్జన్) నేతృత్వంలో,డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి (సర్జికల్ ఆంకాలజీ),డాక్టర్ శిల్ప(అనస్థీషియా)ల సహకారం తో, అత్యవసర మయోమెక్టమీని (ఫైబ్రాయిడ్‌ను తొలగిస్తూ గర్భాశయాన్ని సంరక్షించే ప్రక్రియ) చేయాలని నిర్ణయించుకుంది. శస్త్రచికిత్స సమయం లో రక్తస్రావాన్ని తగ్గించేందుకు, తాత్కాలిక గర్భాశయ ధమని అడ్డుకునే అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. ఈ విధానం అధిక ప్రమాదం లోనూ ఫైబ్రాయిడ్‌ను సురక్షితంగా తొలగించేందు కు సహాయపడింది. నందిత ప్రాణాన్ని మాత్రమే కాదు, ఆమె మాతృత్వ స్వప్నాన్ని కూడా కాపాడగలగడం మాకు గర్వకారణం అని డా. పృథ్వీ తెలిపారు. "ఈ విజయం, అత్యవసర పరిస్థితుల్లో మెడికవర్ అందించే వ్యక్తిగతమైన, ఆధునిక వైద్యం ప్రాముఖ్యతను చాటుతోంది."ప్రస్తుతం నందిత ఆరోగ్యంగా కోలుకుంటూ ఉండగా, ఆమె గర్భాశయం కూడా సురక్షితంగా నిలబడింది. ఈ విజయవంతమైన చికిత్స, అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్యం అందించడంలో మెడికవర్ నిబద్ధతను చాటిచెబుతోంది...

# లింగపల్లిలో నాలా ఆక్రమణల తొలగింపు చేపట్టిన హైడ్రా అధికారులు

## జీహెచ్ఎంసీ అనుమతితో నిర్మించుకుంటే ఎలా కూల్చేస్తారన్న కార్పోరేటర్ రాగం...

## తాత్కాలికంగా కూల్చివేతలు ఆపేసిన హైడ్రా



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : లింగంపల్లి లో హైడ్రా అధికారులు నాలా ఆక్రమణలు తొలగింపు చేపట్టారు. లింగంపల్లి నల్లగండ్ల చెరువు నుంచి చందానగర్ వరకు విస్తరించి ఉన్న నాల వెంట అక్రమ నిర్మాణాలు తొలగించారు. అలాగే నాలా విస్తరణ పరిధి 16 మీటర్లుగా నిర్ణయించిన అధికారులు ఆ మేరకు అక్రమంగా నిర్మించిన కట్టడాలు కూల్చివేశారు.కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ జోక్యం చేసుకుని కూల్చివేతను అడ్డుకుని హైడ్రా అధికారులను ఎదుర్కొన్నారు. నాలాపై ఉన్న భవనాలను విడిచిపెట్టాలని, బదులుగా సోమేశ్వర ఆలయానికి చెందిన భూములలో నాలా అభివృద్ధిని ప్రతిపాదించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. నాలా లోకి వచ్చిన భవనాలను కూల్చొద్దని, అక్కడున్న సోమేశ్వరాలయానికి సంబంధించిన భూమి మాత్రమే స్వాధీనం చేసుకొని నాలా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ లేఅవుట్ వేసిన ప్లాట్స్ కొనుగోలు చేశారని చెప్పారు. జీహెచ్ఎంసీ అనుమతులతో భవనాలు నిర్మించడం జరిగిందని వివరించారు. కానీ అధికారులు ఇప్పుడు వచ్చి నాలా లోకి వచ్చిందని హైడ్రా అధికారులను ఇంటి గోడలకు రంధ్రాలు వేయడం ఏంటని ప్రశ్నించారు.అందుకు దేవాదాయ శాఖ అధికారిణి భారతి ఆక్షేపించారు. నాలా ఆక్రమించిన వారిని వదిలేసి దేవాలయ భూమిని మాత్రమే ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. కూల్చివేతలు తాత్కాలికంగా అధికారులు ఆపేశారు.

# ఎల్‌బి స్టేడియంలో కాంగ్రెస్ శిబిరం

## : నారికేల నరేశ్ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎల్‌బి స్టేడియంలో జరిగిన తెలంగాణ గ్రామ, మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యుల భారీ సమావేశం కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ శుభసందర్భంగా ఖైరతాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నారికేల నరేశ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. నారికేల నరేశ్ నాయకత్వంలో వచ్చిన కార్యకర్తలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పార్టీ ఆదేశాల మేరకు శ్రద్ధతో, శ్రామికతతో పనిచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ పునర్వ్యవస్థీకరణ, గ్రామ స్థాయి నుంచి నాయకత్వ అభివృద్ధి, రాబోయే ఎన్నికల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సమావేశం విజయవంతమైంది.ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ పునరుత్తేజానికి, గ్రామీణ స్థాయిలో బలోపేతానికి బలమైన సందేశం వెళ్లిందని నాయకత్వ వర్గాలు సంతోషాన్ని వ్యక్తం చేసారు.

# నగరంలో నూతనంగా మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూమ్ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ప్రఖ్యాత ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లిలోని నెక్సస్ మాల్ లో తమ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. 3,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ షోరూమ్‌లో బంగారం, వజ్రం, ప్లాటినం, రత్నాభరణాలు, వెండి ఉత్పత్తులతో కూడిన విస్తృత శ్రేణి ఆభరణాలను అందుబాటు లో కి తేనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ అవుట్‌లెట్ ఆంధ్రప్రదేశ్%- %తెలంగాణ రీజన్‌లో 44వ షోరూమ్గా గుర్తింపు పొందిందన్నారు .ప్రారంభోత్సవంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్, ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. అషర్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షోరూమ్ ప్రారంభోత్సవ ఆఫర్లలో భాగంగా బంగారం, రత్నాభరణాలపై 30% వరకు డిస్కౌంట్, వజ్రాలపై ప్రత్యేక తగ్గింపులు జూలై 27 వరకు అందుబాటులో ఉంటాయని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు .ప్రపంచవ్యాప్తంగా 400కి పైగా అవుట్‌లెట్లతో, 13 దేశాల్లో విస్తరించిన మలబార్, తన నాణ్యతా ప్రమాణాలు, వినూత్న డిజైన్లతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుందనీ చైర్మన్ అహ్మద్ వెల్లడించారు.

# పాపిరెడ్డి నగర్‌లో జరుగుతున్నఅభివృద్ధి పనులను పర్యవేక్షించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్లోని రోడ్డు నంబర్ బ్లాక్ 4బి బ్లాక్ 6సి బ్లాక్, 15బి బ్లాక్ గ్రీన్ బెల్ట్ పార్క్ సైడ్ రోడ్డు నంబర్ 14,16, 21 వరకు మొదలు పెట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సీసీ రోడ్ల పనులను వర్షాకాలం స్థానికులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని పాపిరెడ్డి నగర్ కంటెస్టెంట్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యం సదరు కాంటాక్ట్ సిబ్బందికి తెలిపారు. పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బస్తి లోని సీసీ రోడ్ల నిర్మాణ పనులను శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు.. కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వినోద్ కుమార్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, హనుమంతు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, అక్కిరెడ్డి కృష్ణా రెడ్డి, మహేష్, నరసింహ స్థానిక నేతలు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కామన్ గల్లీల్లో నీటి సమస్యలపై నేతల పరిశీలన

## - వాటర్ వర్క్స్ అధికారులకు బీజేపీ మెమోరాండం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ జూబ్లీహిల్స్ లోని జవహర్ నగర్ కామన్ గల్లీ పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరా డ్రైనేజ్ సమస్యలు తీవ్రమైన స్థాయికి చేరాయి. ఇవి ప్రజలకు గణనీయమైన ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, శుక్రవారం బీజేపీ స్థానిక నాయకులు ప్రాంతాన్ని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి నేతృత్వంలో, నీటి సమస్యలు, మురుగునీటి గండాలు వంటి అంశాలను విన్నవిస్తూ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌కు మెమోరాండం సమర్పించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్, గంగారాజు, సుప్రియ గౌడ్, శివ, విజయ్, జబ్బార్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, నర్మద, షాబాజ్, సునీత, నాగలక్ష్మి, గణేష్, చంటి, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు తాగునీటి కోసం బోర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి, మురుగునీటి వల్ల రహదారుల మీద కాచే కాలుష్య దృశ్యాలు స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నాయకులు అధికారులకు వివరించారు. ప్రజాప్రతినిధులు తక్షణ స్పందనతో సమస్య పరిష్కారానికి ముందుకొచ్చిన తీరును స్థానిక ప్రజలు అభినందించారు.



రహమత్ నగర్.. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సభకు రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఎల్బీ స్టేడియం కు బయలుదేరెందుకు సిద్ధంగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు ఆహ్వానం పలుకుతూ బస్సులను జండా ఊపి ప్రారంభించారు.




ఎర్రగడ్డ... బాపు,జై భీమ్, జై సంవిధన్ సభకు ఎర్రగడ్డ డివిజన్ నుండి మొహ్మద్ మోసిన్,ఎర్ర కృష్ణ కుమార్ గారి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఖాజా పాషా,మొహ్మద్ సర్దార్,పి.నర్సింగ్ రావు పి.ఆకాష్,శ్రీనివాస్, మొహ్మద్ జంగిర్,హరికృష్ణ, దీపక్ కాంబ్లీ, శివకుమార్,పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
5 జూలై 2025

# ప్రభుత్వరంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ సంస్థలను కాపాడుకుందాం

**● 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి ● యూనైటెట్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్, యూనియన్స్(యుఎఫ్‌పియు) పిలుపు**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో పాటు 4 కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయ్యాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈనెల 9 న దేశవ్యాప్త సమ్మెలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల ఉద్యోగులుపెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె సన్నద్ధంలో భాగంగా హైదరాబాద్, కోఠి లోని ఎఐబిఇఎ రాష్ట్ర కార్యాలయంలో గురువారం యూనైటెట్ ఫోరం ఆఫ్ పబ్లిక్ సెక్టార్ యూనియన్స్(యుఎఫ్‌పియు) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ కోఆర్టినేటర్ వి.ఎస్.బోస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు, యుఎఫ్‌పియు కన్వీనర్ ఎన్.వి. రమణ, ఎఐపిఆర్‌డిఎ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. జలాల్లుద్దిన్, ఎం.శివశంకర్(జిఐజిఎఐఎ, తెలంగాణ) బి. నర్సింహులు (పోస్టల్ యూనియన్,తెలంగాణ), పి.అజయ్ కుమార్, పి. ఉదయ్ భాస్కర్, (డిజిఎస్, ఎపిటిబిఇఎఫ్), ఎఐబిఒఇ అధ్యక్షులు పిఎస్‌పిఆర్ పణికుమార్, జిఐఇఎఐఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.కిషన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. నూతన ఆర్థిక విధానాల పేరుతో కేంద్ర ప్రభుత్వం తిరోగమన పోకడలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్‌లు, ఇన్సురెన్స్ రంగాలను ప్రైవేట్‌పరం చేసేందుకు ఈ రంగాలను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకుల జాతీయకరణ తర్వాత 1990 ల నాటికి 60 శాతం వరకు పెరిగిన ప్రభుత్వరంగ బ్యాంకుల గ్రామీణ శాఖలు మళ్ళీ 26 శాతానికి పడిపోయేలా చేశారన్నారు. . వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఎంస్‌ఎంఇ రంగాలకు బ్యాంక్ రుణాలు రోజురోజుకి తగ్గిపోతున్నాయి మరోవైపు. ఎన్‌బిఎఫ్‌సిలు,పేమెంట్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు రంగప్రవేశం చేసేలా చేసి . ప్రభుత్వరంగ బ్యాంకుల ద్వారా రుణాలు అందని పేద మధ్య తరగతి ప్రజలు ఈజీ మనీయాప్ అందుబాటులోకి తీసుకురావడంతో ఫైనాన్స్‌కంపెనీల ఉచ్చులోపడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వరంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చెయ్యడంతో పాటు. బ్యాంక్, గ్రామీణ బ్యాంక్, ఇన్సూరెన్స్ రంగ ప్రైవేటీకరణను ఆపాలని, ఇన్సూరెన్స్ వ్యాపారం లో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిరోధించడంతోపాటు ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలను విలీనం చెయ్యాలని తదితర డిమాండ్లతో చేపట్టిన ఈ సమ్మెను జయప్రదం చేయాలని రాంబాబు కోరారు. వి.ఎస్. బోస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి అనేక రాయితీలను ఇస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా కార్మిక చట్టాలను 4 కోడ్ల రూపంలో మార్చడం గర్హనీయమన్నారు. ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో దేశ వ్యాప్తంగా 25 కోట్లమంది సంఘటిత, అసంఘటిత కార్మికులు, రైతులు, బ్యాంకింగ్, భీమా రంగం ఉద్యోగులు పాల్గొంటున్న ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యమై విజయంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇనార్బిట్ మాల్‌లో 'నియోటౌట్' షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభం

మాదాపూర్ మేజర్ న్యూస్ : సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్ ఆదివారం నుంచి ప్రత్యేక షాపింగ్ పండుగతో సందడిగా మారింది. 'ఇనార్బిట్ నియోటౌట్' పేరిట జూలై 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు రెండవ ఎడిషన్ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 100కు పైగా ప్రముఖ బ్రాండ్లపై 50 శాతం వరకు అజేయమైన రాయితీలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రాత్రి అర్ధరాత్రి వరకు రిటైల్ షాపులు తెరిచే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. వినియోగదారులకు ప్రత్యక్ష వినోదం, నైట్ లైఫ్ వైబ్స్‌ను కలగలిపిన వినూత్న అనుభవాన్ని కల్పించనున్నట్టు పేర్కొన్నారు. జూలై 4న ప్రత్యేక కాఫీ రేవ్‌తో వేడుకలు




ప్రారంభమయ్యాయి. సెంట్రల్ డీజే జోన్‌తోపాటు టిమ్ హోర్టన్స్, థర్డ్ వేవ్, స్టార్‌బక్స్ వంటి బ్రూవింగ్ దిగ్గజాల సాన్నిధ్యం ఆకర్షణగా నిలిచింది. సాయంత్రం సంగీతం, సుగంధ కాఫీ మేళవింపుతో సందడి చల్లార్చింది. జూలై 5న అక్షర్ బ్యాండ్ సంగీత ప్రదర్శన, జూలై 6న ఫ్లాష్ మాబ్‌తో గ్రాండ్ ఫినాలే జరగనుంది. 15 మంది ప్రొఫెషనల్ డాన్సర్లు మాల్ అంతటా 20 నిమిషాల ప్రదర్శన ఇస్తారని నిర్వాహకులు వెల్లడించారు. వచ్చే మూడు రోజులు మాల్ సందర్శకులకు ఒక ప్రీత్యర్థమైన వినోద ప్రయాణంగా మలుచుకోనుందని నిర్వాహకుల అభిప్రాయం.

# బాధుతుడికి ఎల్‌ఓసి అందజేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.హఫీజ్ పేట్ డివిజన్ సాయి నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జాఫర్ వైద్య చికిత్స కోసం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2 లక్షల .50 వేల విలువైన ఎల్‌ఓసి ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంజూరు చేయించారు.ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాఫర్ కు ఎల్‌ఓసి అనుమతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎల్‌ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీకి జాఫర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్ ,హరి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డి బసవతారక నగర్ వాసులకు అండగా ఉంటా : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్‌లో గౌలిదొడ్డి బసవతారక నగర్‌లోని సర్వే నెం. 36, 37 లోని ప్రభుత్వ భూమిపై గత 30 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాలతో గుడిసెలు తొలగించిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించారు. స్థానికంగా కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం బాధితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, వారి సమస్యలను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ , ,బిసి పొలిటికల్ జె.ఏసి సమన్వయకర్త బందారపు నర్సయ్య ,బిసి జెఏసి నాయకులు తిరమని నాగరాజు , స్థానిక బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోశయ్యతో ఎంతో అనుబంధం ఉండేది

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సనత్ నగర్ నియోజకవర్గ ఓటరుగా అమీర్ పేటలోని నివాసం ఉండడం వలన తనకు ఆయనతో ఎంతో అనుబంధం ఉండేదని మాజీమంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.రోశయ్య 92 వ జయంతి సందర్భంగా అమీర్ పేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా హాస్పిటల్ ఆవరణలో మొక్కలను నాటారు.అనంతరం రోశయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి సభ్యుడిగా,ఎమ్మెల్యే గా,ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా,తమిళనాడు గవర్నర్ గా పని చేసిన ఆయన విశేషమైన సేవలు అందించారని గుర్తు చేశారు.అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య గారికే దక్కిందన్నారు.ఎవరైనా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తారని,కానీ రోశయ్య ను వెతుక్కుంటూ పదవులు వచ్చాయని పేర్కొన్నారు.పదవులు అంకితభావంతో ఆయన చేసిన పనికి, కృషికి దక్కిన గౌరవాలుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట కార్పొరేటర్ సరళ,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,హాస్పిటల్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు,ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్,అమీర్ పేట డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు ప్రవీణ్ రెడ్డి, గుడిగే శ్రీనివాస్ యాదవ్,ఆకుల రాజు,శివ, ఉత్తమ్ కుమార్,వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన సనత్ నగర్ బిజెపి నేతలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షుడు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన బిజెపి నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి జాయింట్ కన్వీనర్ ఆకుల మహేశ్ కుమార్,సీనియర్ నాయకులు వై.శ్రీనివాస రావు,సుమన్ కుమార్,సుధాకర్ ముదిరాజ్,అశ్విని,రమేశ్ గౌడ్,శ్రావణ్ కుమార్,గంటా శ్రీనివాస్ బాబు తదితరులున్నారు.

# స్పాలపై నిరంతర నిఘా తప్పదు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్పా కేంద్రాల్లో పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం నారాయణగూడ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సిబ్బంది హిమాయత్ నగర్ పరిధిలోని స్పా లను పరిశీలించారు. రిజిస్టర్స్ , అందిస్తున్న సేవలు, అనుమతులకు చెందిన పత్రాలను చెక్ చేశారు. నిబంధనలకు లోబడి చట్టప్రకారం స్పాలను నడపాలని ఆదేశించారు. అసాంఘిక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్యది కీలక పాత్ర

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించారని ఆయన చేసిన పోరాటం తరతరాలుగా స్ఫూర్తిగా నిలిచి పోతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లోని ఆయన విగ్రహానికి, ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ.. తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి లూదిన సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొముర య్య త్యాగం చిరస్మరణీయం అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్. పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరే టర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి యువత అల్లూరి సీతామరాజు చూపిన బాటలో నడవాలి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు మహోజ్వల శక్తి ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఉష ముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్ తో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. మన్యం ప్రజలలో విప్ల బీజాలు నాటి ప్రజలను చైతన్య పరిచి స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చైతన్య పరిచిన మహానుభావుడు అల్లూరు సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల చిన్న వయసుల్లోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీషు పాలనను ఎదిరించిన గొప్ప యోధుడని అన్నారు., సాయుధ పోరాటం ద్వారా మాత్రమే భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి



విముక్తి లబిస్తుందని నమ్మి.. తెల్లదొరల పైకి విల్లు ఎక్కుపెట్టిన ధీరుడు అని అన్నారు . అయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం అని , ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచినా గొప్ప వ్యక్తి ఆయన అడుగు జాడలో యువత నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పవర్ బోరు లీకేజీ మరమ్మతులు చేయిస్తా : కార్పొరేటర్ మేకల సునీత యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సత్వర చర్యలు తీసుకుంటున్నానని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు. శుక్రవారం ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్ లో పర్యటించారు. పవర్ బోరు లీకేజీల కారణంగా తగినంత నీటి సరఫరా జరగక పోవడంతో వాడుక నీటికి తీవ్ర ఇబ్బందిగా ఉందని, సమస్యను పరిష్కరించాలని ఇందిరా నెహ్రూ నగర్ కాలనీవాసులు, కార్పొరేటర్ ఎదుట వాపో యారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ పవర్ బోరు లీకేజీలను పరిశీలించారు. తన సొంత డబ్బులతో లీకేజీలను మరమ్మతులు చేయించి పవర్ బోరు నీటిని అందజేస్తానని ఆమె, కాలనీవాసులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, సిద్దిరాములు, నగేష్ గౌడ్, మర్రి శీను, అనిత, కావలి శ్రీనివాస్, భరత్ (గోల్డ్)మల్లేష్, అశోక్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య79వ వర్ధంతి



హైదరాబాద్, మేజర్న్యూస్: తెలంగాణ తొలి పోరాట యోధుడు, అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి శంషాబాద్ కురుమ సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ పోరాటంలో కురుమలు చేసిన త్యాగాలు, బలిదానాలు స్మరిస్తూ తెలంగాణ కోసం పోరాటం చేసిన యోధుల్లో దొడ్డి కొమరయ్య ఒకరని స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ నాయకులు కర్రె మధుసూదన్ కుర్మ , శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, తుల్జా గారి విజయ్ కుమార్, బుడుగు మహేందర్, శంషాబాద్ మున్సిపాలిటీ కురుమ సంఘం నాయకులు, మండల నాయకులు తదితరలు పాల్గొని నివాళులు అర్పించారు.

# కాలనీలలో కార్పొరేటర్ శ్రవణ్ పాదయాత్ర



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సీతారాంనగర్, వెస్ట్ శ్రీ కృష్ణానగర్ లలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, జీహెచ్ఎంసీ అధికారు లతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సంద ర్భంగా పలు చోట్ల పేరుకు పోయిన డె బ్రిస్ ఎత్తివేయాలని ఆయన అధికారులకు సూచించారు. పలు చోట్ల, చెట్ల ట్రిమ్మింగ్ చేయాలని కాలనీ వాసులు కోరగా, దీనికి కార్పొరేటర్ వెంటనే స్పందించి, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కరెంటు డిపార్ట్మెంట్ వారిని స్పేసర్లు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఏఎంఓహెచ్ మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు బాలమణి, గిరి, హార్టికల్చర్ సూపర్ వైజర్ రాజు, కాలనీ వాసులు మదన్, కిషోర్, వర్షా, స్నేహ, ప్రేమ్, రఘు వీర్ సింగ్, లక్ష్మణ్, రాము, బీజేపీ నాయ కులు నందు, సూరజ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిం చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులోని అల్లూరి విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు మహోన్నత వ్యక్తి అని, దేశానికి సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి చేసిన పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న అల్లూరి సీతారామరాజు 27 సంవత్స రాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికొ య్యలను ముద్దాడిన వీరుడని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్స్, బ్యాగులు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపో తుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీని వాస్ రెడ్డి,నాయకులు ప్రవీణ్ , జంపా ల్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావును కలిసిన బండపల్లి సతీష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్ను కోబడిన రాంచందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ కుమార్ గౌడ్.

# మాజీ ఉప రాష్ట్రపతి, మాజీ గవర్నర్‌లను కలిసిన బిసి సంఘం నాయకులు



హైదరాబాద్, మేజర్న్యూస్: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన బిసి సంఘాల ప్రతినిధులు, ప్రైమ్ నైన్ చానల్‌లో పొలిటికల్ అడ్వయిజర్ డివివి సత్యనారాయణ, ఎస్ఆర్ నగర్ బిసి వెలమ సంఘం అధ్యక్షుడు గొల్లు బాబూరావులు కలిసి ఓసిలో చేర్చబడ్డ 26+1 కులాలను తిరిగి బిసిల్లో చేర్చాలని చేస్తున్న ప్రయత్నాలను మాజీ ఉప రాష్ట్రపతి, మాజీ గవర్నర్, ఎపి బిజెపి అధ్యక్షుడు మాధవ్‌లకు వివరించారు.

# లక్కీషా బంజారా స్ఫూర్తితో బంజారా హక్కులకై ఉద్యమిస్తాం

● విస్మరించిన బంజారా వీరుడు చరిత్రను వెలికి తీస్తాం ● లక్కీషా బంజారా చరిత్ర పై పరిశోధన చేయాల్సిన అవసరం ఉంది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గిరిజన శక్తి మరియు భారత్ గోర్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా మహావీరుడు, గొప్ప చక్రవర్తి లక్కీ షా బంజారా 445వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహాన్, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ సభ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బంజారా గాంధీ, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవా సమితి జాతీయ అధ్యక్షుడు జగన్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 16వ శతాబ్దంలో దక్షిణ ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవేత్త, నాడు ఢిల్లీలో అద్భుతమైన ఆర్కిటెక్ట్ నిర్మాణం చేసిన చక్రవర్తి లక్కీషా గా కొనియాడారు. లక్కీ షా బంజారా చరిత్ర పై పరిశోధన జరగవలసిన అవసరం ఉన్నదని, ఆయన గొప్పతనం దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. నగరంలో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటుతో పాటు ఆయన చరిత్ర పైన ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని, బంజారా వీరుల యొక్క చరిత్రను బయటికి తేవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు,బంజారా మేధావులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనుంజయ నాయక్ , జనరల్ సెక్రటరీ హరిచరణ్, స్కిల్ ట్రైనింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాకేష్ నాయక్, గిరిజన శక్తి నాయకులు జెడి నాయక్, కార్తీక్ నాయక్, శ్రీమాన్ నాయక్, చిరంజీవి నాయక్, హోము నాయక్, స్వామి నాయక్ సైదా నాయక్,కుమార్ నాయక్ హనుమా నాయక్, ఉస్మానియా విద్యార్థి నాయకుడు అభయ్, బంజారా కళాకారులతో పెద్ద ఎత్తున శంఖారావం పూరించి నగరా మోగించి ఘనంగా వారి జయంతి కారణమని నిర్వహించారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

## వైదేహినగర్‌లో నూతన డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గెలిపించిన ప్రజల సంక్షేమం డివిజన్ అభివృద్యే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నానని అందులో భాగంగా ప్రతి నిత్యం కాలనీలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటు పరిష్కరిస్తున్నానని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని వైదేహినగర్ రోడ్ నెంబర్ 4/1లో నూతన డ్రైనేజీ పైప్ పనులను శుక్రవారం ఆయన కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సాయబాబా దేవాలయం వద్ద నుంచి శివాలయం వరకు నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దశల వారిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, ఇంజనీరింగ్ విభాగం ఎఇ గోపాలకృష్ణ, కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు సిహెచ్. మల్లేశం, కార్యవర్గ సభ్యులు ఎన్. వెంకటేశ్వర్లు, నామ కోటేష్, కోశాధికారి శివరాం ప్రసాద్, బయన్న, జాయింట్



సెక్రటరీ జంగారెడ్డి, రామన్ చౌదరి, మినేష్, వినోద్, భాస్కర్‌రావు, డివిజన్ బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నుండి కడప శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వరకు విశ్వకర్మ చైతన్య యాత్ర

● ఆదివారం ఉదయం ఎల్బీనగర్‌లో యాత్ర ప్రారంభం ● విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు విశ్వనాదుల పుష్పగిరి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నుండి కడప జిల్లాలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి మఠం వరకు 450 కిలో మీటర్లు పాదయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు విశ్వనాధుల పుష్పగురి తెలిపారు. ఎల్బీనగర్‌లోని శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో సంకల్పం తీసుకొని, తెలంగాణ జాతిపిత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర సార్, తెలంగాణ మలిదశ అమరవీరుడు శ్రీ కాంతాచారి విగ్రహాల వద్ద ముఖ్య అతిధులు జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తారని పుష్పగిరి తెలిపారు. ఆదివారం ఉదయం జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా

విరివిగా విచ్చేస్తున్న వినియోగదారుల కోసం మరో రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఎక్స్‌పో
ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరించడం ద్వారా కళాకారులకు పని కల్పించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. అందానికి, హుందాతనానికి ప్రతీక అయిన చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత రంగానికి ప్రోత్సాహం కల్పించినట్లు అవుతుందన్నారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారిలోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాకు కాలనీల వాసుల నుంచి విశేష స్పందన వస్తుందని మేళాలో ఉన్న చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను వినియోగదారులు ఇష్టంగా కొనుగోలు చేస్తు మేళాలో సందడి చేస్తున్నారని వారు తెలిపారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్స్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్,



కొండపల్లి బొమ్మలు తదితర నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని మేళా నిర్వాహకులు అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు. విశేషంగా విచ్చేస్తున్న వినియోగదారుల కోసం మరో రెండు మాత్రమే మేళా (ఎగ్జిబిషన్ ) అందుబాటులో ఉంటుందని, కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని, మేళాను సందర్శించి మనసుకు నచ్చిన, మెచ్చిన చేనేత వాస్త్రాలు, వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## జలమండలి డివిజన్-4 గన్‌ఫౌండ్రి సెక్షన్ మేనేజర్ వేధింపులకు భరించలేకపోతున్నాం-మమ్ములను బదిలీ చేయండి జి.ఎం. సారూ

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జలమండలి డివిజన్ -4 గన్‌ఫౌండ్రి సెక్షన్ ఇన్‌ఛార్జ్ మేనేజర్ వేధింపులు తట్టుకోలేకపోతున్నాం,తమను వేరే సెక్షన్‌కు బదిలీ చేసి పుణ్యం కట్టుకోండి సారూ.... అంటూ గన్‌ఫౌండి సెక్షన్ సిబ్బంది మూకుమ్మడిగా డివిజన్ -4 జనరల్ మేనేజర్‌నుకల్సి వినతిపత్రం అందజేసి మొరపెట్టుకున్నారు. ఇన్‌ఛార్జ్ మేనేజర్‌మీద ఈనెల 1వ తేదిన జి.ఎం.కు ఫిర్యాదు చేస్తే,ఏకంగా తమమీద ఛార్జ్ మెమోలను తయారుచేసి,తమను మరింత బెదిరింపులకు గురిచేస్తున్నారని,ఆయన కింద పనిచేయాలంటేనే ఏమాత్రం ఇష్టం ఉండడంలేదన్నారు. అనారోగ్యంకు గురిఅయి, ఆసుపత్రికి వెళ్ళాల్సి వచ్చినప్పుడు ఇన్‌ఛార్జ్ మేనేజర్‌కు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్‌చేసి తగిన సమాచారం అందించేందుకు ప్రయత్నిస్తే, ఏమాత్రం మేనేజర్ ఫోన్ లేపరని,తమ ఫోన్లను ఏమాత్రం పట్టించుకోరని,తాము ఏమైపోయిన ఏమాత్రం స్పందించరని,ఆలాంటపుడు తామేట్లు సెక్షన్‌లో విధులు నిర్వహించాలని వారు జి.ఎం.కు సమర్పించిన వినతిపత్రంలో విన్నవించారు. తాము ఏమాత్రం కాస్త ఆలస్యం అయితే,వెంటనే అటెండెన్స్ రిజిస్టర్‌ను బీరువాలో పెట్టుకుని వెళ్ళిపోతారని,అదే ఆవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆలస్యంగా వచ్చిన వారిపట్లమాత్రం మెతక వైఖరీని అవలంభిస్తున్నారని,రెగ్యూలర్ సిబ్బందిపట్లమాత్రం కక్షసాధింపు చర్యకు పాల్పడుతున్నందునే, తామంతా,ఆయన వేధింపులు భరించలేక,తమను వేరే సెక్షన్ కార్యాలయానికి బదిలీ చేయాలంటూ జి.ఎం.కు మొరపెట్టుకున్నామని సెక్షన్ సిబ్బంది పేర్కొన్నారు. తమ న్యాయమైన సమస్యలను మానవతాధృక్పథంతో స్పందించి, తమకు తగిన న్యాయం చేయాలని, తాముమాత్రం ఇన్‌ఛార్జ్ మేనేజర్ కింద మాత్రం పనిచేయలేమని,తామందరిని బదిలీ చేయండి లేదా ఇన్‌ఛార్జ్ మేనేజర్‌నైనా బదిలీ చేసి తమకు తగిన న్యాయం చేయాలని సెక్షన్ సిబ్బంది జి.ఎం.కు మొరపెట్టుకున్నారు.

## సమరభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనానికి హిమాయత్ నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం లాల్ బహుదూర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్యఅతిథిగా హాజరు రానున్న ఈ సభలో కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖైరతాబాద్ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ పిలుపు మేరకు డివిజన్ నుంచి భారీ సంఖ్యలో వెళ్లారు. కాంగ్రెస్ నాయకులు రామన్ గౌడ్ పార్టీ నాయకులను ముందుండి సభకు నడిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకి సమ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, డివిజన్ అధ్యక్షులు నయీమ్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, జాకీ హుస్సేన్, పూర్ణచందర్, యాదగిరి, ప్రియరాజస్వాల్, రమేష్, సుజాత, అనూష, పూర్ణిమ, అభిషేక్, అజర్, చాంద్ పాషా, బాల్ కిషన్, జోసెఫ్, జై కృష్ణ, భాష, సుధాకర్, సాహెబ్, ఫారుక్, మోసిన్, సందీప్, శేఖర్, హితేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు ఘనంగా స్వాగతం పలికేందుకు మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎల్ బి స్టేడియానికి తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు మల్కాజిగిరి చౌరస్తా లో ఈ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ శాఖను ఏర్పాటు చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఏగౌతమ్ జైన్ అధ్యాయ అధ్యక్షుడిగా నియామకం




సోమాజిగూడ/మేజర్ న్యూస్:దేశంలోని పురాతన వాణిజ్య సంఘాల్లో ఒకటైన చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తాజాగా తెలంగాణ శాఖను ప్రారంభించింది. పోకర్ణ గ్రూప్ చైర్మన్ గౌతమ్ చంద్ జైన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాధాపూర్‌లోని హోటల్ అవాసాలో "భారతదేశ%-%యుకె ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ప్రభావం"పై ప్యానల్ చర్చ ను నిర్వహించారు.యుకె డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జాతీయ అధ్యక్షుడు హేమంత్ జైన్, డి.జి.ఎఫ్.టి సంయుక్త డైరెక్టర్ అక్షయ్ ఎస్.సి, హైదరాబాద్య విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ, పి. హెచ్ .డి.సి.సి.ఐ ప్రధాన కార్యదర్శి డా. రంజిత్ మెహతా తదితరులు మాట్లాడారు.వారి అభిప్రాయం ప్రకారం

భారత్%-%యుకె మధ్య వాణిజ్యం వచ్చే దశాబ్దంలో 50% పెరిగే అవకాశం ఉందని అన్నారు.ఎఫ్.టి. ఏ తెలంగాణ రాష్ట్రంలో ఐటీ, ఔషధ, వస్త్ర పరిశ్రమలకు లో ప్రయోజనం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఏం.ఎస్.ఏం పరిశ్రమ లకు కి బ్రిటన్ టెక్నాలజీ, పెట్టుబడుల రూపంలో అవకాశాలు కూడా మెరుగ్గా ఉంటాయన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాల్లో 1.5 లక్షల మందికి పైగా సభ్యత్వంతో పని చేస్తోందన్నారు.

ఎఫ్.టి. ఏ అమలుతో ఎగుమతులు, ఉద్యోగావకాశాలు పెరిగే అంచనా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతెలంగాణ పరిశ్రమలకు వినూత్న దిశగా మార్గనిర్దేశం చేయనుందన్నారు.

# మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

కాప్రా, మేజర్ న్యూస్: మధుర చారిటబుల్ ట్రస్ట్ అందజేస్తున్న సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మధుర మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ లో వెస్లీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ ను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. అలాగే క్రీడా సామాగ్రితో పాటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి




ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లి కార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హక్కుల సాధనకై ఆగస్టు 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో, మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైశ్యులు తరలిరావాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర ప్రతినిధులతో కలిసి రణభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. వైశ్య కమిషన్ ఏర్పాటుతోపాటు వైశ్య బందును ప్రవేశపెట్టాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ లో వర్గీకరణ తేవాలని డిమాండ్ చేశారు. తమ జనాభా అనుగుణంగా రాజకీయాల్లో వాటా తేల్చాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు శాతం సీట్లు తమకు కేటాయించాలని పార్టీలను కోరారు. 50 మండలాలకు గా ను ఎంపీపీ, జడ్పిటిసి లను తమకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మేమెంతో మాకంతా స్థానం కల్పించినప్పుడే తమ హక్కులు నెరవేరుతాయని ఆయన అన్నారు. వైశు ్యల హక్కుల సాధనకై తాము నిర్వహిస్తున్న చలో హైదరాబాదుకు తరలివచ్చి రణభేరిని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంగునూరు రమేష్, కోశాధికారి కండెరాం నరేష్, అనంత రాములు గుప్తా, వెంకటేశ్వర్లు, కొత్త రవి ,శ్రీను ,ధారా రమేష్, పశు పతి, ఒరుగంటి నాగేశ్వరరావు, పబ్బతి శ్రీను, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నగరంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం డా. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, డా.మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్ వి.జే.టి. విద్యా సాగర్, లయన్ సి.హెచ్. గోపాలకృష్ణ ,వనితా భారత్ అధ్యక్షురాలు జి.కృష్ణవేణి, జి.లక్ష్మి, జయశ్రీ డా.హిప్నో పద్మా కమలాకర్ పిల్లలకు పోషకాహారం, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్లు సూర్యుడు లాంటి వారున్నారు. సూర్యుడు అంధకారాన్ని తొలగించి వెలుగు నింపినట్లే, డాక్టర్లు మానవ జీవితాల్లో ఆరోగ్యపు వెలుగులను పంచుతారని చెప్పారు . వారు మనల్ని రక్షించి ప్రాణాలకు దారి చూపేవారన్నారు. సంక్షోభాల్లో వారు చూపే త్యాగం, సేవలు మరువలేనివని తెలిపారు.

వైద్యులు అంటే కేవలం రోగాలను పరీక్షించి మందులు ఇవ్వడమే కాదు%ౌ% వారు సమాజానికి జీవం పోసే దేవదూతలు న్నారు. తమ కుటుంబాలను,




వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి, ప్రజల ఆరోగ్యానికి అహర్నిశలు కృషిచేసే నిజమైన హీరోలని తెలిపారు.

# ఘనంగా సెయింట్ థామస్ హతసాక్షి డే



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్ బిషప్ భాస్కర్ మూలకాల తన నివాసంలో శుక్రవారం ఘనంగా సేయింట్ థామస్ హతసాక్షి దినోత్సవం జరిపి దేశ ప్రజలకు భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఈ ఇండియన్ క్రిస్టియన్ డే సుఘనంగా జరుపుకుంటారని అన్నారు.పరంగిమలై భారతదేశంలోని తమిళనాడులోని చెన్నైలోని ఒక చిన్న కొండ, గిండికి సమీపంలో చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి చాలా సమీపంలో ఉందనీ చెప్పారు. భారతదేశంలోని పురాతన సిరియన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వారి చర్చి యొక్క మూలాన్ని సెయింట్ థామస్ ది అపోస్టల్ గా గుర్తించారనీ, సేయింట్ థామస్ 20 సంవత్సరాలు సువార్త ను ప్రకటించి క్రీ.శ 72లో మైలాపూర్ లో హతసాక్షి గా హత్యకు గురయ్యారని అన్నారు. ఆయన మరణించిన దినం ప్రతి యేటా జూలై 3న పండుగగా జరపుకుంటారని అన్నారు. భారతదేశానికి సువార్త ఇంగ్లీష్ వారి ద్వారా రాలేదని, ఇజ్రాయెల్ నుండి వచ్చిందని గుర్తు చేస్తూ అది మాత్రమే కాకా వస్కోడీ గామా అమెరికా నుండి సముద్ర మార్గాన్ని మన దేశానికి కనిపెట్టకముందే భారతదేశంలో క్రైస్తవులు వున్నారని తెలిపారు. బైబిల్ లోని పాత నిబంధనలోని పరో కాలం నానీ సమాజ మందిరం చిన గోగు కేరళ లోని కొచ్చిలో ఉందని ఆయన వెల్లడించారు.

### బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా జూలై 5న బాధ్యతలు స్వీకరించనున్న రాంచందర్ రావు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్. రాంచందర్ రావు ఎన్నికైన సందర్భంగా జూలై 5 తేదీన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. అనంతరం కార్యక్రమాలు మొదటగా ఉదయం 7:30 నిమిషాలకు తార్నాకలోని రాంచందర్ రావు నివాసం నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్ట్స్ కాలేజ్ వద్ద గల సరస్వతి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు అసెంబ్లీ దగ్గర్లో ఉన్న గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తారు. తర్వాత ఉదయం 10.30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారు. 11 గంటలకు చార్మినార్ లోని భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, బీజేపీ రాష్ట్ర పదాధికారులు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

**-కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజ న్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ లో పర్యటించి, ఈ కాలనీలో నూతనంగా చేపడుతున్న ఆర్ సీసీ పైపు లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మౌలాలి డివిజన్ పరిధిలోని అన్ని మురికి వాడలు, కాలనీలలో అభివృద్ధి పనులను వేగ వంతం చేశామన్నారు.ఈ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, శరవేగంగా పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశిం చామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



### జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్న

# టౌన్ ప్లానింగ్ అధికారులు



## అక్రమ భారీ నిర్మాణాలపై చర్యలు ఏవీ?





ఎల్బీనగర్ నుండి నాగోలు వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న షెడ్డు

సరూర్ నగర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ సరూర్ నగర్ సర్కిల్ –5 టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అక్రమాలతో నిండిపోయి అవినీతి కంపు కొడుతోంది. అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపీ లేరనే నెపంతో, అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి అడ్డదారుల్లో అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఫిర్యాదులు,ఆరోపణలను లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతూ, రెండు చేతులా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఏసీపీ కింది స్థాయి అధికారుల పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడ్డిన్నారం డివిజన్ పరిధిలోని కమల నగర్ కాలనీ లోని ,వీవీ నగర్ కు వెళ్ళే మార్గంలో సైట్ లో 'టీఎస్ బీ పాస్' చట్టానికి విరుద్ధంగా అదనపు అంతస్తులతో భారీ కట్టడం నిర్మిస్తున్నప్పటికీ ఈ భవనంపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా నిర్మిస్తున్న అక్రమ భవనాన్ని కూల్చివేయడానికి జంకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, చైతన్యపురి డివిజన్ హనుమాన్ నగర్,గడ్డి అన్నారం, కొత్తపేట్ డివిజన్ లో పెద్దఎత్తున ఎలాంటి అనుమతులు లేని షెడ్లు భవనాలు నిర్మిస్తోన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరుతూన్న కాలనీవాసులు నేతల ప్రోద్బలంతో, అడ్డూఅదుపు లేకుండా వెలుస్తోన్న కట్టడాలపై 'హైడ్రా' తరహాలో తక్షణం కొరడా ఝులిపించి అదుపు చేయాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- కాపు సేవా సమితి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు
- కార్యక్రమ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ వారికి వెంకటరావు
- వంగవీటి మోహనరంగా ఘనంగా నివాళులర్పించిన ఎంపీ, ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- తరలివచ్చిన వంగవీటి మోహనరంగా అభిమానులు




కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్: శుక్రవారం బాలాజీనగర్ కెపిహెచ్‌బి కాలనీ విజయదుర్గ టిఫిన్ సెంటర్ దగ్గర తెలంగాణ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో 78వ వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు జరిగాయి. తెలంగాణ కాపు సేవా సమితి అధ్యక్షుడు డా॥ సారికి వెంకటరావు, సెక్రెటరీ ఆకుల రామ్ సమక్షంలో కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌లు వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు కాలనీ ప్రజలను, తెలంగాణ కాపు సేవా సమితి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేద, పీడిత వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, రంగా కేవలం కాపు జాతి కాకుండా అన్ని కులాల వారు స్మరించుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బాబురావు, మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, లహరి, సాగర్, ఐబిఎం రామాంజనేయులు, బండి సుధ, స్వరూపగౌడ్, మాణిక్యాలరావు, కాలనీ సీనియర్ సిటిజన్ అంజిరెడ్డి, నాగేశ్వర్‌రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, రిటైర్డ్ ఇడి సింగరేణి లక్ష్మణ్, ఆర్‌టిసి శ్రీను, ఏడుకొండలు, శ్రీనివాస్, సూరిబాబు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్‌లు ఎమ్మెల్యే, ఎంపిలను లైబ్రరీ పై అంతస్థు గురించి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ కాపు సేవా సమితి సభ్యులు ఎంతోకాలంగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు హిందూ స్మశాన వాటిక ఎంతో అవసరం ఉందని ఎమ్మెల్యే, ఎంపిలకు వినతపిపత్రం ఇచ్చారు. ఎంపి ఫండ్స్ నుండి కమ్యూనిటీ హాల్ పై అంతస్థు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



## మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెన్నులో వణుకు పుట్టించిన మహా యోధుడు అల్లూరి సీతారామరాజు అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు కెపిహెచ్బి రోడ్ నెంబర్ ఒకటి నందు అల్లూరి సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువతరం అందరికీ తెలిసేలా పెద్దలు వివరించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, సీనియర్ నాయకులు శ్యామలరాజు, కిరణ్ వర్మ ,భీమరాజు, ప్రభాకర్ గౌడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్ బి స్టేడియం లో జరిగిన తెలంగాణ గ్రామ, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే విచ్చేసిన సందర్భంలో ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తా (బడా గణేష్) వద్ద నుండి బయలుదేరి వెళ్లిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి సామాజిక న్యాయ సమరభేరి ఉపకరిస్తుంది

## హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్యుల సమ్మేళనం (సామాజిక న్యాయ సమర భేరి ) సభకు హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు గ్రామ, వార్డు అధ్యక్షులతో సమ్మేళనం నిర్వహించడం దేశంలోనే మొదటి సారి కావడంతో వనస్థలిపురం డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి తరలి వెళ్తున్నట్లు ఈ సందర్భంగా రామారావు తెలిపారు. మొదట కాంగ్రెస్ పార్టీ జెండాలను భుజాన మోస్తు, నినాదాలు చేస్తు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభకు కదిలారు. సామాజిక న్యాయ సమర భేరి సభ రాజకీయాల్లో ఓ మైలు రాయిగా నిలవబోతుందని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఈ సభ ముఖ్య భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా నేలపాటి రామారావు ఆకాంక్షించారు.

# మస్క్యులర్ డిస్ట్రోఫీ వ్యాధితో కండరాల క్షీణతతో నడవలేని స్థితిలో ఉన్న గోపాల్ కు నిత్యావసర సరుకుల వితరణ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో కండరాల క్షీణతతో గత 25 సంవత్సరాలుగా లేవలేని పరిస్థితిలో బాధపడుతున్న చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన అంజమ్మ కుమారుడు జంపాల గోపాల్‌కు సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ నిత్యావసర సరుకులు అందజేశారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని నాకు ఫోన్ చేసి వారి కుటుంబ బాధను వ్యక్తం చేశారని, దీంతో తాను వెంటనే వీడియో కాల్ చేసి అతని ఆరోగ్య పరిస్థితి కనుక్కొని టి.వి 9 ద్వారా వచ్చిన మెసేజ్‌ను కూడా చూసుకొని వారిని తన వంతు సహాయంగా అందేయాలన్న సంకల్పంతో వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందజేసినట్లు ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ తెలిపారు. దేశంలో ఈ వ్యాధికి మెడిసిన్ కూడా లేదని,, మస్క్యులర్ డిస్ట్రోఫి వ్యాధి కాళ్లు, చేతులు పని చేయక మాట వరకే పరిమితమైన గోపాల్‌కు ధైర్యం చెప్పి మానవ సేవే మాధవ సేవ అని మదర్ చూపిన బాటలో అందరూ నడవాలని



ఇలాంటి వారిని అందరు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రాజు, గాలిబ్ తదితరులు ఉన్నారు.

# వేదాంత ఇండియా విజన్ డాక్యుమెంట్ అల్యూమినియం, రాగి పత్రాల ఆవిష్కరణ

## వికసిత్ భారత్ కోసం ఆత్మనిర్భర్ అల్యూమినియం రంగాన్ని నిర్మించేందుకు ఒక కీలక పథకంగా భావిస్తోంది

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వ బొగ్గు, గనులు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించిన జాతీయ అల్యూమినియం విజన్ డాక్యుమెంట్‌ను వేదాంత స్వాగతిస్తోంది. ఇది భారతదేశాన్ని గ్లోబల్ అల్యూమినియం హబ్‌గా మారుస్తున్న దిశగా ఒక కీలకమైన ముందడుగు.ఈ పత్రంలో పేర్కొన్న వ్యూహాత్మక పాయిలర్లలో స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యం సాధించడం, మౌలిక పదార్థాల్లో ఆత్మనిర్భరత, తక్కువ కార్బన్ ఉద్గారాలతో వినూత్న పరిష్కారాలు, అధిక విలువ కలిగిన ఎగుమతుల అభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయి. ఇవి కలిపి దేశీయ డిమాండ్‌ను తీర్చడమే కాకుండా 2047 నాటికి ప్రపంచ అల్యూమినియం మార్కెట్‌లో 10% వాటాను సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించాయి %-% ఇది ఆత్మనిర్భర్ మరియు వికసించు భారత లక్ష్యానికి సహాయపడుతుంది.అల్యూమినియాన్ని ఒక వ్యూహాత్మక జాతీయ ప్రాధాన్యత కలిగిన లోహంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పత్రం తెలియజేస్తోంది. పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రిక్ మొబిలిటీ, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రక్షణ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో అల్యూమినియం కీలక పాత్ర పోషించనుంది. 2047 నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేందుకు అల్యూమినియం కీలక పాత్ర పోషించనుంది. అల్యూమినియం డిమాండ్ ఆ ఆవధిలో ఆరు రెట్లు పెరగనుంది. ఈ డిమాండ్‌ను తీర్చేందుకు ప్రస్తుతం 4.5 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తిని 20 సంవత్సరాల్లో 37 మిలియన్ టన్నులకు పెంచాల్సి ఉంటుంది, దీని కోసం రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి అవసరం అవుతుంది.భవిష్యత్తు అవసరాలను తీర్చేందుకు దిగుమతులపై ఆధారాన్ని తగ్గించేందుకు, బాక్సైట్ ఉత్పత్తిని 2030 నాటికి 50 ఏం పి టి ఏకి, 2047 నాటికి 150 ఏం పి టి ఏ కి పెంచాలి. స్క్రాప్ సేకరణ రీసైక్లింగ్ ద్వారా సర్క్యులారిటీని ప్రోత్సహించాలి, వినియోగ తీవ్రతను పెంచాలి, ఉత్పత్తి విలువ చైన్ అంతటా నాణ్యతపై దృష్టి పెడాలి. డిజిటలైజేషన్, %ూ×% ఆటోమేషన్ వంటి ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీని అమలు చేయడం ద్వారా పరిశ్రమ మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. భారతదేశం అల్యూమినియం రంగాన్ని తిరిగి నిర్వచించేందుకు సిద్ధంగా ఉన్న ఈ సమయంలో, వేదాంత ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి, ఈ రంగాన్ని స్థిరమైన అభివృద్ధి, ప్రపంచ పోటీ సామర్థ్యం మరియు జాతీయ శక్తి ప్రదర్శనగా తీర్చిదిద్దేందుకు తన నిబద్ధతను మళ్లీ ధృవీకరిస్తోంది

# జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

# జన్మదిన వేడుకలు పండగ వాతావరణం కనబడేలా నిర్వహించుకుందాం

## డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం, బౌద్ధనగర డివిజన్ న్యూ అశోక్ నగర్ బస్తీలో ఎంఎస్‌పి డివిజన్ అధ్యక్షుడు చాలా గూడెం దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణం చేపట్టరు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగల లక్ష్య సాధనకై ఎస్సీ వర్గీకరణకై మూడు దశాబ్దాలకు పైగా పోరాడి సాధించుకున్న విజయం జాతి అందుకుంటున్న ఈ శుభ సందర్భంగా జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవం ఘనంగా ప్రతి డివిజన్ బస్తీలలో పండుగ వాతావరణం కనబడేలా జరుపుకుందాం అన్ని వేల సంవత్సరాలుగా అణిచివేతకు గురైన జాతి, కులం పేరు కూడా ధైర్యంగా చెప్పుకోలేని స్థితిలో ఉన్న జాతి, తమకై జరుగుతున్న అణిచివేతను ఎదుర్కోవడానికి తమ కులం పేరు ధైర్యంగా చెప్పుకోవడానికి ముందుకొచ్చిన దినం జులై 7 అని ఇంతటి ఘనత జాతికి సాధించి పెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యావత్తు జాతికి తరుపున వందనాలు తెలియజేస్తూ జూలై 7న ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమానికి అండదండలు అందించిన అగ్రకులాల బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల పెద్దలకు డివిజన్ వార్డ్ మెంబర్లను స్థానిక కార్పొరేటర్‌ని ఆహ్వానించి ఘనంగా సన్మానించడం జరుగుతుందని, జూలై 7న హైదరాబాద్ జిల్లా 15 నియోజకవర్గాలలో ప్రతి డివిజన్ బస్తీలలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దెను నిర్మించుకోవడంలో భాగంగా ఈ రోజు బౌద్ధనగర్ డివిజన్ న్యూ అశోక్ నగర్ బస్తీలో నూతన ఎమ్మార్పీఎస్ గద్దె భూమి పూజ చేసి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎడ్ల రుద్ర మాదిగ, తుమ్మల శివప్రసాద మాదిగ, డప్పు మహేష్ మాదిగ, రజక సంఘం నాయకులు నారాయణ, నాయిబ్రహ్మ నాయకులు, అరవింద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డికి గౌతమినగర్ కాలనీ వాసుల కృతజ్ఞతలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో ఓపెన్ జిమ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్ మంజూరు అయిన సందర్భంగా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి ఆద్వర్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కిషన్, జాయింట్ సెక్రటరీ గోపిచంద్, భాస్కర్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరిరెడ్డి, ఆంజనేయులు, కమిటి సభ్యులు జగన్, కాలనీ వాసులు డి.వి రామారావు, మారీశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# నూతన కమిటీ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి అవుట్ సోర్సింగ్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ జన సమితి అనుబంధ కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రాన్స్‌పోర్ట్ జిహెచ్ఎంసి ట్రాన్స్‌పోర్ట్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జహీర్ ను, అధ్యక్షుడిగా కే బాలరాజును ప్రధాన కార్యదర్శిగా జగదీష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో కార్మికులందరూ సామాజిక బాధ్యతను కుటుంబ బాధ్యతగా స్వీకరిస్తున్నారని, వారి పనికి సరైన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జిహెచ్ఎంసి లో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి మన యూనియన్ పని చేయాలని సూచించారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ రానున్న కాలంలో నగరవ్యాప్తంగా యూనియన్ బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జన సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను ఇప్పించడంలో కోదండరాం సార్ కృషి చేశారని కొనియాడారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించామని మరికొన్ని సమస్యలను కోదండరాం సార్ సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీకి ఉపాధ్యక్షులుగా బి యాదగిరి సయ్యద్ ఫయాజ్ జెడి కుమార్ బి రాజు భూపతి బి అశోక్లను ఎన్నుకోగా అడిషనల్ సెక్రటరీగా టీ మురళి ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్ కృష్ణ కోశాధికారిగా భగవతి రెడ్డిలను మహిళా సెక్రటరీగా వరలక్ష్మీ లను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులను వివిధ జోన్ అధ్యక్షులను నూతనంగా ఎన్నుకున్నారు.

# వైద్యశిరోమణి



మెగాసిటీ నవ కళావేదిక వైద్యశిరోమణి పురస్కారాల ప్రదానంలో పురస్కార గ్రహీతలతో వ్యవస్థాపక అధ్యక్షులు అంకెనపల్లి మల్లికార్జునరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు పాల్గొన్నారు .-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఫీజుల దోపిడీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి

- ప్రైవేట్ పాఠశాలలు పిల్లలకు 25% సీట్లను రిజర్వ్ చేయవలసిందే
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ బడ్జెట్ లో విద్యపై కేటాయింపులు రెండింతలు పెంచాలి
- కేజీ తో పిజి వరకు ఉచిత విద్య అందించాలి
- ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన విద్యా హక్కు చట్టం ప్రతి బిడ్డకు విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిందని, ప్రభుత్వాలు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి ఏం.వి ఫౌండేషన్ కార్యదర్శి ఆర్. వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు. హైదరాబాద్, బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో శుక్రవారం "ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య మరియు ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీలపై ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ అధ్యక్షత వహించగా అఖిల పక్ష నాయకులూ, వివిధ సంఘాలనుండి మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ విద్యాహక్కు చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిందని, విద్యా హక్కును రక్షించడం, గౌరవించడం మరియు నెరవేర్చడం రాష్ట్రాల బాధ్యత అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై 10 నుండి 15 శతం బడ్జెట్ కేటాయిస్తే, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయబడుతుందని తెలిపారు. విద్య హక్కు చట్టంలో భాగంగా కేజీ టూ పిజి వరకు ఉచిత విద్య అందించాలని కోరారు. టీచర్స్ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ అధ్యక్షులు జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించి, పిల్లలకు నాణ్యమైన విద్యను అందిచాలని కోరారు. తల్లితండ్రుల సంఘం అధ్యక్షురాలు జి. భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 5 వేల ప్రభుత్వ పాఠశాలలలో మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఒకటే టీచర్ పాఠాలు చెప్పడం, విద్య వ్యవస్థ ఎంత దారుణంగా తయారైందో తెలుస్తుందన్నారు. విద్య వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు చేపట్టి, బడ్జెట్ లో నిధులు పెంచి పాఠశాలలలో మౌలిక సదుపాయాలు, నిపుణులైన టీచర్లు పెంచితే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయబడుతుందని అన్నారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలుకాకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విద్య సమస్యలపై పోరాడితేనేగాని ప్రభుత్వాలు స్పందించవని, పోరాటాలు తీవ్రతరం చేయవలసిన అవసరముందన్నారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షగా మారిందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం దేశంలోని 6 నుంచి 14 ఏళ్ల వయస్సుగల పిల్లలందరికీ తప్పనిసరిగా ఉచిత, నిర్బంధ విద్య అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రైవేట్ విద్య సంస్థల దోపిడీని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, వారి పై క్రిమినల్ చేయాలి చేపట్టాలని అయన కోరారు. బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోయిందని, ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చు అవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని తెలిపారు. విద్యా హక్కు చట్టం అమలు చేయడంతోపాటు నాణ్యమైన విద్యను అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో చైల్డ్ రైట్స్ ఫోరమ్ ప్రతినిధి డి. ప్రకాష్, మదర్ లవ్ సంస్థ ప్రతినిధి డా. ఏ. శ్రీనివాస్, స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి కె. వెంకట్ సాయినాథ్, అక్షర ఫౌండేషన్ ప్రతినిధి ఆంజనేయులు, ఆప్ నేతలు డా. సోలొమన్ రాజ్, సుధారాణి, నర్సింగ్ యమునా గౌడ్, డా. లక్ష్య నాయుడు, జావీద్ షరీఫ్, జిల్లోజు హేమ, దర్శనం రమేష్, సోహైల్, షాబాజ్, అజీజ్ బేగ్, రాకేష్ రెడ్డి, రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే అథ్లెట్‌పై శ్రద్ధ.. పిల్లల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తుంది

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియోసన్ వారు నిర్వహించిన 11వ సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలలో పరుగు పందెంలో తమ సత్తా చాటి రెండవ స్థానంలో నిలువడంతో పాటు జూలై 6న వరంగల్‌లో జరుగు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అర్హత సాధించిన చిన్నారి దీనను లాయన్స్ క్లబ్ దిల్‌సుఖ్‌నగర్ శాఖ అధ్యక్ష్యులు ఎం.రాజశేఖర్, సామాజిక సేవ నాయకులు, విద్యుత్ శాఖ యూనియన్ నేత డా.కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు దిల్‌సుఖ్‌నగర్ లాయన్స్ క్లబ్ ఆద్వర్యంలో శుక్రవారం పోటీలో పాల్గొన్న చిన్నారులను జీటీఎస్‌కాలనీ గ్రౌండ్‌లో ఘనంగా సత్కరించి అభినందించారు. కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు ఇలా స్పోర్ట్స్‌పై శ్రద్ధ కనబరుస్తున్న పిల్లలకు ప్రోత్సాహం అందజేయడం ఎంతో అవసరం. ఇందులో భాగంగా గత ఐదు సంవత్సరాల నుండి జీటీఎస్ గ్రౌండ్‌లో అథ్లెటిక్‌లో చిన్నారులకు ఉచితంగా కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాము ఇందుకు పెద్ద మనస్సుతో ముందుకు వచ్చిన కోచ్ అనిల్ అయ్యప్పకు మనమంతా




అభినందనలు తెలుపాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారధీనగర్ సొసైటి మాజీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటాస్ ఫౌండేషన్ హైదరాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం







బంజారాహిల్స్, మేజర్‌న్యూస్.. ఇంటాస్ ఫౌండేషన్ అప్నా ఘర్ లాంటి చొరవను కలిగి ఉంది. ఇందులో, క్యాన్సర్ రోగులు ఉచిత వసతి మరియు ఆహారాన్ని పొందవచ్చు. దూర ప్రాంతాల నుండి లేదా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారు వారికి ఉపయోగపడే ఈ సౌకర్యాలను పొందవచ్చు. వసతి మరియు ఆహారంతో పాటు, మేము అప్నా ఘర్ నుండి ఆసుపత్రికి మరియు ఆసుపత్రి నుండి అప్నా ఘర్‌కు రవాణా సౌకర్యాన్ని అందిస్తున్నాము, రోగులు మరియు సంరక్షకులకు కౌన్సెలింగ్ సౌకర్యం, పరిశుభ్రమైన భవనం మరియు పరిశుభ్రమైన ఆహారం మా ప్రత్యేకత. ఈరోజు 03-07-2025న జరిగే వారపు కార్యకలాపాలలో భాగంగా, మెడికోవర్ హాస్పిటల్ సహకారంతో లబ్ధిదారుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాము. డాక్టర్ సిమ్రాన్ సల్మా జనరల్ మెడిసిన్ అన్ని లబ్ధిదారులకు సంప్రదింపుల కోసం సమయం కేటాయించింది. ఉచిత దంత సంప్రదింపులు అందించే డెంటల్ సర్జన్ డాక్టర్ లికిత మరియు ఆప్టోమెట్రిస్టులు అయిన శ్రీ హమీద్ %ఆ% సాయి కిరణ్ అప్నా ఘర్ యొక్క అన్ని లబ్ధిదారులకు ఉచిత తనిఖీలు చేశారు. శ్రీ ప్రదీప్ ఇంటాస్ ఫౌండేషన్‌తో శిబిరాన్ని నిర్వహించిన సమన్వయకర్త. అన్ని లబ్ధిదారులు సందేహాలపై స్పష్టత పొందారు మరియు అన్ని విధాలుగా ప్రయోజనం పొందారు. ఇది ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా రోగులందరికీ అత్యంత ప్రయోజనకరమైన కార్యాచరణ

### బీజేపీ తెలంగాణ నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు

మేడ్చల్‌జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ శాసనమండలి సభ్యులు ఎన్.రామచందర్‌ను మేడ్చల్‌జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంకిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### అల్లాపూర్ నుండి చలో ఎల్బీస్టేడియం ప్రారంభించిన దేవరింటి మస్తాన్‌రెడ్డి, నరసింహయాదవ్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఎల్బీస్టేడింలో జరుగుతున్న కాంగ్రెస్ సభకు ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్న సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ నుంచి సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు వందలాది మంది కార్యకర్తలు తరలివెల్లారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి తెలిపారు. అందుకే మహిళలు, యువకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ సభకు వచ్చారన్నారు. బండి రమేష్ నాయకత్వంలో అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కనకయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, భారతమ్మ, రంగారావు, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య గౌడ్, ధర్మారావు, పవన్‌కుమార్, సురేష్ పాటిల్, రమేష్ ఆచారీ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### ఓల్డ్ సఫిల్ గూడ అశూర్ ఖానా దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ అశూర్ ఖానా ను గురువారం రాత్రి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ దర్శించుకున్నారు. తౌఫిక్ ఆహ్వా నం మేరకు అశూర్ ఖానా దర్శించు కున్న బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మదన్ మూర్తి, జైరామ్, జియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'మల్కాని'కి అరుదైన గౌరవం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః జైగణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా కవయిత్రి,సమాజసేవకురాలు డా.మల్కాని విజయలక్ష్మిని నియమించారు. ఈమేరకు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.జైన్‌కుమార్ చారి చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందుకున్నట్లు మల్కాని ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. జైన్‌కుమార్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మట్టి వినాయకుణ్ణి పూజించాలని,పర్యావరణాన్ని కాపాడాలనే నినాదంతో గత సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను నగరంలో ఘనంగా విజయవంతంగా కావడానికి సమితి కృషిచేసిందని మల్కాని విజయలక్ష్మి తెలిపారు. మన పండుగలను రక్షించుకోవడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షింపబడతాయని బోనాలు, గణేష్ ఉత్సవాలు నగరంలో శాంతియుతంగా ప్రజలు జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జైగణేష -అని 1001సార్లు రాయడం ద్వారా భక్తి ఫలిస్తుందని ఆమె అన్నారు.

# వంగవీటి మోహనరంగా ఆశయాలు కొనసాగిస్తాం

- ఘనంగా78వ వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు
- వందల మందితో భారీ ర్యాలీ
- పలు చోట్ల రంగా విగ్రహానికి నివాళులు
- ఆయన ఆశయాలను కొనసాగిస్తాం
- కాపు సంఘం నాయకులు పిఎస్ఆర్కే భగవాన్



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ః జోహార్ మోహన్ రంగ జోహార్... జోహార్... వంగవీటి రంగను ఆదర్శ ంగా తీసుకొని ఆశయా లను కోనసాగిస్తాం అని వంగవీటి మోహన్ రంగా అభిమానులు తెలిపారు. కూకట్ పల్లి కాపు సంఘం నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు పి ఎస్ ఆర్ కే భగ వాన్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. రంగ జయంతి వేడుకలు సందర్భంగా కెపిహెచ్బి కాలనీ నుండి వందలాది మందితో భారీ కార్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కూకట్ పల్లి కే పి హెచ్ బి కాలనీ బస్ స్టాప్ లో గల మోహన్ రంగ విగ్రహానికి కాపు సోదరులు, అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ, గాజులరామారం, ప్రగతి నగర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ 78వ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి అయిన ఆయన పేదల కోసం పోరాడుతూనే ప్రాణాలు వదిలారు అని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్న అంటే నేను ఉన్నానని చెప్పే గొప్ప నాయకుడు అని కొనియాడారు. అనునిత్యం ప్రజాసేవల్లో ఉంటూ ప్రజలకు అండగా నిలిచేవరని అలాంటి మనిషి ఈ రోజు మనమధ్య లేకపోవడం చాలా బాధాకరం అని, అయనప్పటికి మేమంతా ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సోదరులు, వంగవీటి మోహన్ రంగ అభిమానులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం నిమ్స్ హాస్పిటల్‌కి వచ్చిన వ్యక్తి అదృశ్యం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ వద్ద ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా ముధోలేకి చెందిన యతేవర్ ప్రకాష్ (వయస్సు 50) అనే వ్యక్తి జూన్ 26వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో అదృశ్యమయ్యారు. యతేవర్ సోనా భాయ్ ముథోల్ కి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగిని. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, పుట్టుకతోనే ఒక కాలులో వైకల్యంతో ఉన్న ఆమె కుమార్తె కీర్తనకి చికిత్స కోసం ఆమె భర్త మరియు తండ్రితో కలిసి జూన్ 23న నిమ్స్ హాస్పిటల్కు వచ్చారు. చికిత్స కొనసాగుతున్న సమయంలో ప్రకాశ్ జూన్ 26న మధ్యాహ్నం భోజనం కోసం బయటకు వెళ్తానని చెప్పి వెళ్లారు. అయితే ఆ తరువాత తిరిగి రాలేదు. అతను తన మొబైల్ ఫోన్‌ను కుటుంబ సభ్యుల వద్దే వదిలి వెళ్లాడని, ఫిర్యాదులో పేర్కొన్నారు. గాలింపు చర్యల కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, స్వగ్రామంలో కూడా వాకబు చేసినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదు. ఈ ఘటనపై జూన్ 28న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అదృశ్యమైన ప్రకాష్ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రకాష్ నీ చూసిన వారు లేదా సమాచారం కలిగిన వారు ఫోన్ నంబర్ 88856 24356కు సంప్రదించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి రంగస్వామి తెలిపారు.

## అగ్నిస్నానం చేయిస్తున్న 'మౌన' శ్రీ కవిత్వం..స్ఫూర్తివంతం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కవిగా ఓ మూడుపాదాలతో నగరంలోకి దిగిన కవి మౌనశ్రీ మల్లిక్ విశ్వరూపమై ఎదిగి సినిమాకవిగా మారి గొప్పకవిత్వాన్ని ,సినీగీతాలను సాహిత్యలోకానికి అందిస్తున్నారు. దిగంబం (2009),గరళం(2013),తప్పస్పృహ(2015) కవితాసంకలనాలను ఈ కవి వెలువరించారు. ఇప్పుడు 'మంటల స్నానం'కవితాసంకలనంతో మన ముందుకు వచ్చారు కవి మౌనశ్రీ మల్లిక్!..80కి పైగా కవితలతో 108పేజీలతో ఈ కవితాసంకలనం వెలువడింది. ఈ కవితలన్నీ మనకు మౌనశ్రీ గొప్పకవిత్వంగా బహుమానంగా మనకు అందించారు!మచ్చుకు కొన్నికవితాపాదాలు మీకోసం...!! అదేమిటో నాన్నలకు ఆత్మాభిమానం ఎక్కువ/బిడ్డలు సంపాదన పరులు కాగానే/మహారాజుల్లా మహాప్రస్థానానికి పయనమవుతారు/మనల్ని వెన్నంటి ఉండే నీడలా మారిపోతారు(పేజీ10)-నాన్నపై కవి ప్రేమను కుమ్మరించాడు ఈ కవితలో!..ప్రాణి ప్రార్థన సృష్టి ఎలా ఆలకిస్తుందో/మనిషి ఆర్తనాదం కూడా ఈ జగత్తు అలానే వింటుంది/సాటి మనిషి తప్ప!(పేజీ24)-అంటూ కవి పరుల విషాదాన్ని పట్టించుకోని మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేస్తాడు.కారణం తెలియదు/ఒక్కోసారి ఇంట్లోనే తప్పిపోయి /దిగులు మేఘానవుతాను!(పేజీ46)-అని కవి వాపోయి అంతలోనే తాను ఎలా సేదతీరి 'పెదవులపై నవ్వులు విరబూసిందెలానో' రహస్యాన్ని 'కరణేషు మంత్రి'కవితలో కవి చెప్పకనే చెబుతాడు! ..ఏం చేయబోతున్నావో ఎవరికీ చెప్పకు/ఏం చేశావో మాత్రం అందరికీ చెప్పు(పేజీ67)-అని కవి జీవిత 'పాఠం' చెబుతున్నాడు.వారు గొంగళిపురుగు దశనే ఇష్టపడతారు/సీతాకోకచిలుకలుగా మారి బతకాలను కోరు(పేజీ78)-'ఎవరికి వారే తోపులనుకునే' అహంకారం తలకెక్కిన సమూహాలకు దూరంగా ఉండటమే మంచిదని కవి సలహాఇస్తున్నాడు ఈ కవితలో!...యాంత్రికమవుతున్న నా జీవితాన్ని /సజీవంగా ఉంచే సంజీవని కౌగిలి(పేజీ99)..నిర్దయగా పొంచి వున్న శిశిరాలను తరిమే /చైత్రపు చినుకు కౌగిలి-కావాలంటూ ప్రేమతత్వాన్ని ఈ కవితలో కవి గొప్ప విరహంతో చెప్పడం మనల్ని విస్మయుల్ని చేస్తుంది!..ఇక పుస్తక శీర్షికగా నిలిచిన మంటల స్నానం కవితలో మనిషి అగ్నితత్వాన్ని కవి సందేశాత్మకంగా చెప్పాడు.అప్పుడప్పుడు నిప్పును పిడికిల్లోకి తీసుకోవాలి..కొన్నిసార్లు మంటల్లో దూకి బయటకు రావాలి..అగ్నికీ లలెప్పుడూ ఎర్రపొద్దులా పొడుచుకు రమ్మంటాయి..జీవితంలో ఒక్కసారైనా చెడుపై దావానలమై ఎగబడి దాడి చేయాలి!..గొప్ప సందేశాత్మక కవితగా స్ఫూర్తి నిచ్చే కవితా పాదాలను కవి మనకు ఈ కవితలో అందించాడు.

## అన్ని డివిజన్లను ప్రగతి పథంలో నడిపారు

### -కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ హయాంలో ప్రగతి పథంలో నడిపారని సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.డివిజనులోని బస్టాండ్ పార్కులో నూతన బోర్ వెల్ ను ఆమె శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్ యాదవ్ బోర్ వెల్ పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఆయన ఆదేశాల మేరకే నేడు బోర్ వెల్ ను తాను ప్రారంభించానని పేర్కొన్నారు.ప్రజలకు లబ్ధి చేకూర్చే అభివృద్ధి పనులను చేసేందుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మిర్జా ఖలీల్ బేగ్,రాజు, పురుషోత్తం,రాము,అర్జున్ తదితరులున్నారు.

## వన మహోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటిన నారాయణ స్కూల్ విద్యార్థులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం కాలనీలో నారాయణ స్కూల్ పిల్లలతో గో గ్రీన్, సేవ్ ట్రీ , సేవ్ వాటర్ అంటూ స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ భవిష్యత్తులో మాస్కు, ఆక్సిజన్ ఎప్పటికీ పెట్టుకునే రోజులు రాకూడదంటే మన తక్షణ కర్తవ్యం వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలను నాటి సంరక్షించుకోవడమే అని అన్నారు.స్కూలు స్థాయి నుండి పిల్లల్లో అవేర్నెస్ తేవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమ ంలో వైస్ ప్రిన్సిపల్స్ కవిత,లక్ష్మిల తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ముందుకు వస్తే

### కాంగ్రెస్‌ను మళ్ళీ గెలిపించే బాధ్యత ఉద్యమకారులే తీసుకుంటారు!'-రుద్రశంకర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ విముక్తి కోసం తాను కీలకంగా పనిచేసానని తెలంగాణ ఉద్యమనేత రుద్రశంకర్ పేర్కొన్నారు. తాను బీసీ బిడ్డను ఆసిఫాబాద్ లో ఉద్యోగం చేస్తున్న క్రమంలో బహుజన తత్వం అలవాటైందని, బీసీ,దళిత,మైనార్టీ ,ఆదివాసీలతో కలసి ఉద్యమించడం నేర్చుకున్నట్లు ఆయన తెలిపారు.కొమరం భీం వీరుని ఘన చరిత్ర ఆనాడే తెలిసిందన్నారు.బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గుబావుల్లో మరణించింది అగ్రవర్ణాలు కాదని, కష్టించి పనిచేసే ఎస్సీలేనని అన్నారు.20యేళ్ళ వయస్సులో తనకు ఉద్యమస్ఫూర్తి వచ్చిందని తన పోరాటల ఫలితంగానే ట్యాంక్‌బండ్‌పై చేతిలో తుపాకితో ఉన్న కొమరంభీం విగ్రహాన్ని పెట్టేలా చేసినట్లు తెలిపారు.నిరంతర సంఘటిత పోరాటాల వల్లే ఉద్యమకారుల సంక్షేమం సాధ్యమవుతుందని రుద్రశంకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని , ఆ దిశగా సీఎం ముందుకు వస్తే చరిత్రలో నిలిచిపోతాడని, మళ్ళీ రేవంత్‌రెడ్డిని ,కాంగ్రెస్ పార్టీని ఉద్యమకారులే గెలిపించుకుంటారని రుద్రశంకర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. గ ల్ఫ్ ప్రవాసభారతీయుల సంక్షేమానికి, కొమరం భీం చరిత్ర,వారసులకు తగిన గుర్తింపు ఇవ్వడంలో సీఎం రే వంత్‌రెడ్డి చూపిన మేలుకు రుద్రశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరిన యూత్ కాంగ్రెస్ నేతలు



**అల్లాపూర్, మేజర్‌న్యూస్ :**జై బాపు, జై భీమ్,సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు సభకు హాజరు కానున్న %ూ×జజ% అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు గ్రామస్థాయి నేతలతో %ూ.దీ% స్టేడియం లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యములో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మధురా నగర్ నుండి పెద్ద ఎత్తున్న ర్యాలీ గా బయలు దేరి వెళ్లారు .కార్యక్రమములో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ూ.ఎ%. మల్లేష్ గౌడ్ ,వెంగళ రావు నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు %ూ%. సన్నీ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, బన్ని, శ్రావణ్ రాజు, శ్వేతా,నాగరాజు,N.T.U.C నాయకులు నాగరాజు, మోజెస్, తదితరులు పెద్దయెత్తున బయలుదేరి వెళ్లారు.

# మహనీయులు స్వామి వివేకానంద 123 వవర్ధంతి వేడుకలు

## స్వామి వివేకానంద విగ్రహానికి ఘన నివాళులర్పించిన బి.ఆర ఎస  మీర్ పేట్ శ్రేణులు




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 04): జిల్లెల్ గూడ మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ నేతృత్వంలో మహనీయులు స్వామి వివేకనంద 123వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ , జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో మహనీయుడు స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని వివేకానంద చౌరస్తా వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి , గౌరవ అతిథితులుగా రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప , సిద్దాల లావణ్య బీరప్ప , బొక్క రాజెందర్ రెడ్డి , దోమల పల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్, గడ్డమీది రేఖ లక్ష్మన్ ముదిరాజ్, మాజీ కోప్షన్ సభ్యులు పల్లే జంగయ్య గౌడ్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , జ్ఞానేశ్వర్ చారి, సుర్వీలతా, శేఖర్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, అబ్బనమోని గోపి యాదవ్, నాయకులు మామిడి సుదర్శన్ రెడ్డి, ఐతరాజు వెంకటేష్, కర్రే వెంకటేష్ కురుమ, జమాల్ పూర్ బాల్ రాజ్, దండు మహెందర్ , హాతిరామ్ నాయక్, మహిళా నాయకురాలు బిందు స్వామి వివేకానంద అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సిల్క్, కాటన్, లెనిన్ వస్త్రాల్లో వందశాతం నాణ్యతకు వేదికగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఈనెల 5నుండి ఏర్పాటు చేస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్కు సంబందించిన బ్రోచర్ ని ఆమె ఆవిష్కరించారు. బోనాలు, వరలక్ష్మీ వ్రతాలకు ప్రత్యేక వస్త్రాలను ఏర్పాటు చేశామని నిర్వాహకులు వినయ్ కుమార్. శ్రీనివాసరావు తెలిపారు. అంతేకాకుండా దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చెందేరి, కోల కట్రోటా, ఉప్పాడ, జమ్దాని, కాంత, బెనారస్, గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్, కాశ్మీరితో పాటు పలు ఫ్యాన్సీ డిజైనరీ, వస్త్రాల్లో ఆభరణాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 13వరకూ ఉదయం 9 నుండి రాత్రి 10 వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:




రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ పుట్టిన రోజు పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకులు చీకోటి ప్రవీణ్. అనంతరం లక్ష్మణ్ తో సమావేశం అయ్యారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



## కాంగ్రెస్ సమ్మేళనానికి బయలుదేరిన జల్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 04):ఎల్బీ స్టేడియంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మేళనానికి జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం, సామాజిక న్యాయ సమరభేరి పేరుతో నిర్వహించిన సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సందర్భంగా, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కె లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఐఎన్ టిసి అధ్యక్షులు నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్, శాంతమ్మ, బాలాజీ, బీరదార్, సంపంగి నరసింహ, బొజ్జ రమేష్, మేరాజ్ పటేల్, మల్లికార్జున, బబ్బు, చాంద్, బండారి పరమేష్, పుప్పాల మాణిక్యం, కృష్ణవేణి, గోవిందమ్మ, చిట్టెమ్మ, సునీత, మమత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ షాహిన్ షేక్ తెలిపారు. జూలై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుక్క కాటు వేసిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి టీకా వేయించాలని సూచించారు. కుక్క పిల్లలు పెంచుకునే వారు జాగ్రత్తలు తీసుకుంటూ పశువైద్యశాల యందు టీకాలు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ వార్డు బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు విద్యసాగర్ ఆయన అనుచరులతో కలిసి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పుట్టిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ పెద్దోళ్ల సుదర్శన్, వార్డు సభ్యులు మల్లేష్, సీనియర్ నాయకులు, నర్సింలు, యువనాయకులు శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): జూన్ 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో సరితకు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమ్మెకు 39 జాతీయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడి అవలింభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సమ్మెను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్మిక సంఘం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కారోబారల్‌లు బాలరాజ్ గౌడ్, సిద్దు, ముత్యాలు, యాదయ్య, కార్మికులు రాములు, చెన్నమ్మ, రాధ, సత్యమ్మ, సుగుణమ్మ, అంజమ్మ, అలవేలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 04): కేశంపేట మండలం పోమాల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన కుమ్మరి రాంచంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శివశంకర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శివశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, కళ్యాణీ, గ్రామస్తులు కుమ్మరి మహేష్, మహేందర్, రాజు యాదవ్, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆషాడమాసం గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి




గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 04) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ కట్ట మైసమ్మ దేవాలయం లో శుక్రవారం ఆషాడమాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ కార్పొరేటర్ షాపూరం పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం అని . గోరింటాకు ఉత్సవాల్లోఅతివలందరు అధిక సంఖ్య లో పాల్గొని ఆనందంగా వేడుకలు జరుపుకొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.